# ఈ తరం కొడుకు

* రచన: శ్రీ పి. మాణిక్యం *



క్లాసులో కొచ్చి తన ప్రక్కన కూర్చున్న రాజును ఆశ్చర్యంగా చూస్తూ—

''అప్పుడే వచ్చేశావేం రాజూ? మీ ఫాదర్‌ను మీటవలేదా?'' అన్నాడు రమేష్.

''అదంతా చెప్తాను. బయటకు పోయి మాట్లాడుదాం. రా!'' అంటూ లాక్కు పోయాడు రమేష్‌ను.

''నువ్వు మా ఫాదర్ వచ్చినట్లు చెప్పావు. నేను బయటకు వెళ్ళాను.''

చెప్పడం ప్రారంభించాడు రాజు. వింటున్నాడు రమేష్.

రాజును చూసిన ఆ కన్నతండ్రి హృదయం ఆనందంతో నిండిపోయింది. 'రాజయ్య....నా రాజయ్య పేరుతో పాటే పూర్తిగా మారి పోయాడు. ఆ దర్జా, దర్పం చూస్తుంటే దొరబాబులా ఉన్నాడు.' మనసులో అనుకున్నాడు లచ్చయ్య.

రాజు తండ్రిని చూస్తూనే మండి పడ్డాడు.

''ఇది 'లా' కళాశాల అనుకున్నావా? చెప్పులు కుట్టే షాపనుకున్నావా? ఇక్కడి కెందుకొచ్చావ్?'' విసుగ్గా చూశాడు తండ్రివైపు.

రాజు తండ్రి సమాధానం చెప్పేలోగా ఒక ఫ్రెండు పలకరించాడు రాజును.

'హల్లో రాజూ! యిక్కడేం చేస్తున్నావు? ఇతనెవరు?''

కిషోర్ ప్రశ్నకు ఏమని సమాధానం చెప్పాలి? 'మా ఫాదరన్నానంటే, ఈ కంట్రీ బ్రూట్ నీకు ఫాదరా?' అని నవ్వుతాడు అసలే ఈ కిషోర్‌గాడు.

''ఏమి టాలోచిస్తున్నావ్ రాజూ!'' ఆ అడగడంలో తన ప్రశ్నకు సమాధానం చెప్పనేలేదు అన్నట్లుంది.

''అబ్బే—ఏం లేదు. ఇతను మా సర్వెంటు.'' ఛటుక్కున చెప్పేసి, 'హమ్మయ్య' అనుకున్నాడు రాజు.

''బ్రతికించావ్. ఈ కంట్రీ బ్రూట్ మీ బంధువేమో అనుకున్నాను. వస్తాను.'' చకచకా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు కిషోర్.

''బాబూ! సరివెంటు అంటే ఏమిటి?'' తన కొడుకు తెలివి తేటలకు మురిసిపోతూ అడిగాడు లచ్చయ్య.

''సర్వెంటు అంటే నౌకరు అని అర్థం.'' చెప్పాడు రాజు.

''అర్థమయింది బాబూ! ఇందాక నేనెందు కొచ్చానో చెప్పమని అడిగావు కదూ! ఫీజు కట్టాల ఆర్జంటుగా డబ్బు పంపమని ఉత్తరం రాసినావు. నాయుడుబాబు కాళ్ళట్టుకొని ఆ పాకమీద అప్పోడినాను. నువ్వు ఉత్తరం రాసి వారం రోజులయిపోయినాది అని డబ్బులేక ఎంత యిబ్బంది పడుతున్నావో అని నేనే బండెక్కినాను. మీ

(60-వ పేజీ తరువాయి)

రెండు శవాలకు నీళ్ళు పోశారు. కొత్త బట్టలతో అలంకరించారు. తల దువ్వారు. అత్తరు-సెంటు పూశారు. పూల మాలేశారు. ఫొటోలు తీశారు. ఇద్దరినీ ఒకే పాడి మీద పడుకో బెట్టారు. చివరి సారిగా అందరూ ఏడ్చి కన్నీళ్ళు తుడుచుకున్నారు.

కరెక్టుగా మధ్యాహ్నం రెండు గంటలకు, జిల్లా విద్యార్థి సంఘ నాయకుని నాయకత్వము క్రింద, పట్నంలో అన్ని కాలేజీలకు చెందిన విద్యార్థి సంఘ నాయకులు ఎనిమిది మంది పాడి నెత్తారు. పాడి నెత్తిన వాళ్ళలో స్థానిక మహిళా కళాశాల నాయకురాలుకూడ వుంది.

కదిలింది విద్యార్థి సంఘం.

మంగళ వాయిద్యాలు మారు మ్రోగుతుంటే, టపా కాయలు ప్రేలుతుంటే, దారి పొడుగునా పాడి మీద పూల వర్షము కురుస్తూనే వుంది. దారి పొడుగునా జనము బారులు తీరి నిలబడి తడి కళ్ళతో చూస్తున్నారు.

యమ్మ నాకప్పగించి పోనాది. మాఁవా! మన రాజయ్యను మన చెప్పులు కుట్టే పనికి అంకితం చెయ్యమాక. పెద్ద సదువు సదివించు. ఆడు దొరబాబులా బతకాలంది. అందుకే ఎన్ని కష్టాలొచ్చినా నీకు సదువు మాన్పించలేను. ఇంకెప్పుడూ యిక్కడకు వచ్చి నీకు ఇన్‌సల్టు తేబోను. నీ కన్నతండ్రి అని నువ్వు చెప్పడానికి సిగ్గు పడేలా సెయ్యదు. ఇంకా నయం. ఆ దేవుడో పిచ్చోడు అనుకుంటూ నీ నౌకరోడ్నని చెప్పుతున్నందుకు నీ గొప్ప మనసుకు పొంగి పోతున్నాను బాబూ! పొంగి పోతున్నాను. వత్తాను జాగ్రత్తగా సదువుకో. మీయమ్మ కోరిక తీర్చు." అంటూ కళ్ళు వత్తుకుంటున్న లచ్చయ్య ముందునుండి తీవిగా నడిచి వెళ్ళిపోయాడు రాజా.

జరిగినదంతా విన్న రమేష్ అసహ్యంగా చూశాడు రాజావైపు.

"ఒరే రాజూ! నువ్వెంత ఫూల్‌వి రా. నీ జన్మకు కారకుడై, నీ భవిష్యత్తుకు బాటలు వేసే ప్రేమమయుడైన నీ తండ్రిని తెలుసుకోలేక పోయావురా? ఈ చెల్లాంటి నీ మాటలతో అతని హృదయాన్ని తూట్లు తూట్లుగా పొడిచావు. మీ అమ్మ పోయినా ఆదరణా, ఆప్యాయతలకు కొరత లేకుండా మోచాడు నీ తండ్రి. తను చింకిబట్టలు కట్టుకొని నీకు క్రొత్తబట్టలు తొడిగాడు. ఆ బట్టల్లో నిన్ను చూసి మురిసి పోయాడు. ఎందుకో తెలుసా? తనని నువ్వుద్ధరిస్తావని. అతను ఒక పూట తిని, మరో పూట పస్తులుంటూ నీకు కడుపునిండా తిండి పెట్టాడు. నువ్వింత వాడివయ్యావంటే కారణం ఎవరు? నేను న్యాయశాస్త్రం చదివాననుకున్న నీ గర్వం వెనుక, నీ తండ్రి చెప్పులు కుట్టి పంపించే గొప్పతనాన్ని మర్చిపోకు. అలాంటి తండ్రిని గర్వంగా చెప్పుకోవల్సింది పోయి సిగ్గు పడ్డావా? కాదురా, నీలాంటి కొడుకును కన్నందుకు ఆ తండ్రే సిగ్గు పడాలి. ఇదేనా నీ చదువు, నీకు నేర్పిన సంస్కారం? అన్ని మైళ్ళ దూరం నుండి వచ్చిన కన్నతండ్రికి గ్లాసుడు మంచినీళ్ళయినా ఇవ్వకుండా పంపి వేయడమేనా నీకు నీ న్యాయశాస్త్రం బోధించే న్యాయం? నీ చర్మం వొలిచి అతనికి చెప్పులు కుట్టించినా నీ ఋణం తీరేది కాదురా! ఛీ-ఛీ, నువ్వింత మూర్ఖుడి వనుకోలేదురా?"

అప్పటికే రాజా కళ్ళనుండి రెండు కన్నీటిబొట్లు రాలాయి. అతని ముఖంలో పశ్చాత్తాప ఛాయలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

"ఒరే రమేష్! నన్ను క్షమించరా. అతను నా తండ్రిని చెప్పుకునేందుకు అహం అడ్డొచ్చిందిరా? అది నా కన్నతండ్రిని తూలనాడే స్థాయికి పెరిగిపోయింది. నా పాపానికి నిష్కృతి లేదురా! నన్ను క్షమించమని అతని కాళ్ళమీద పడతానురా. రా, స్టేషనుకు వెళదాం."

ఇద్దరూ రిక్షా ఎక్కారు.

"రాజూ!"

ఆలోచనల్లో ఉన్న రాజు ఉలిక్కి పడి "ఏరా!" "ఏరా!" అన్నాడు.

"అక్కడేదో లారీ యాక్సిడెంటులా ఉంది. చూసొద్దామా!" అన్నాడు రమేష్.

ఇద్దరూ రిక్షా దిగారు. ఎదురుగా లారీ ఢీ కొని ఒక మనిషి రక్తం మడుగులో పడివున్నాడు.

అతని ప్రాణా లెప్పుడో పోయాయి.

దగ్గరకు వెళ్ళిచూసిన రాజు, రమేష్ స్థాణువుల్లా ఉండిపోయారు.

అతను రాజు తండ్రి లచ్చయ్య.




కావలెను

చిరకాలముగా మేము తయారుచేస్తున్న ఆర్టు, సిల్కు జమకాళాలు, నూలు జమకాళాలు, కలర్ బెడ్‌షీట్స్ వగైరాలకు ఆర్డరు బుక్ చేయుటకు మంచి అనుభవస్తులైన వారినుంచి కమిషన్ పద్ధతిపైన దరఖాస్తులు కోరబడుచున్నాము.

........................ వివరములకు: ........................

Phone : 731 P. B. No. 61

**Kumareshan Textiles**

PALANI ANDAVAR KOIL ST., BHAVANI - 638 301.